WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 4950 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 19 ఫిబ్రవరి 2026 | వెల : 2-00



## భారత్, ఈయూ ఒప్పందంతో స్వర్ణ యుగం

- రక్షణ, టెక్నాలజీ రంగాల్లో స్పెయిన్‌తో బంధం మరింత బలోపేతం
- రెట్టింపు వాణిజ్యానికి భారత్, ఫిన్లాండ్ అంగీకారం
- 7 దేశాల అధినేతలు, ఇద్దరు సీఈవోలతో మోదీ భేటీ
- ప్రపంచ దేశాల నేతలకు స్వాగతం పలికి, విందు ఇచ్చిన ప్రధాని

2



## నేడు ఏఐ కీలక సదస్సు

- దేశాధినేతల నుంచి ఏఐ సీఈఓల దాకా పాల్గొననున్న అతిరథ మహారథులు
- సదస్సును ప్రారంభించి ప్రసంగించనున్న మోదీ
- తర్వాత మాక్రాన్, గుటెరస్ తదితరుల ప్రసంగాలు
- దేశాధినేతలు, సీఈఓలతో ప్రధాని వరుస భేటీలు

# మన బలం.. నౌకా దళం





### దేశ రక్షణలో నేవీది కీలకపాత్ర
### సమైక్యతా స్ఫూర్తికి నిదర్శనం ఐఎఫ్ఆర్
### విశాఖలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
### 71 యుద్ధ నౌకల నుంచి గౌరవ వందనం స్వీకరణ

స్వర్ణసాగరం విశాఖపట్నం

దేశ సాగర జలాల భద్రతలోనే కాకుండా విస్తృతమైన సముద్ర రవాణా జవ్యవస్థను సురక్షితంగా ఉంచడంలో భారత నేవీ కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. విశాఖ తీరంలో ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్)లో బుధవారం ఆమె పాల్గొన్నారు. ఐఎన్ఎస్-సుమేధపై ప్రయాణించి 71 యుద్ధనౌకల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దంపతులు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి తదితరులు ఉన్నారు. అనంతరం వివిధ దేశాల నేవీ అధికారులు, అతిథులను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడారు. "దేశాల మధ్య సుహృద్భావ వాతావరణాన్ని పెంపొందించడంలో, ఇతర దేశాల నౌకా దళాలతో భాగస్వామ్యాలు నెలకొల్పడంలో భారత నేవీ కీలక పాత్ర పోషిస్తోంది. భారత్, మిత్ర దేశాల మధ్య ఉన్న ఐకమత్యం, నమ్మకం, పరస్పర గౌరవానికి - మిగతా 2లో

## మార్చి 16న 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు



- ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల చేయనున్న ఈసీ
- తెలంగాణ నుంచి 2 సీట్లకు..

2

# ఉగాదికి మరో డీఎస్సీ

- 3,600 పోస్టుల వరకు భర్తీ చేసే అవకాశం
- గతేడాది సిలబస్, నిబంధనలే ఈసారీ అమలు
- పాఠశాల విద్యాశాఖ కసరత్తు పూర్తి



స్వర్ణసాగరం అమరావతి:

రాష్ట్ర ప్రభుత్వం మరో డీఎస్సీ ప్రకటించేందుకు సిద్ధమైంది. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని ఇటీవల విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు నోటిఫికేషన్‌కు ప్రణాళిక సిద్ధం చేసింది. ఉగాది పండగ సందర్భంగా ఉపాధ్యాయ నియామకాలకు ప్రకటన విడుదల చేయాలని భావిస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి ఖాళీల వివరాలను పాఠశాల విద్యాశాఖ సేకరించింది. అన్ని రకాల పోస్టులూ కలిపి 3,600 వరకు ఉండొచ్చు. ఆదర్శ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్లు, సంక్షేమ శాఖలకు చెందిన - మిగతా 2లో

# విశాఖలో ఐకానిక్‌గా భారత్ మండపం



- రూ.29,018 కోట్ల పెట్టుబడులు.. 22,407 మందికి ఉపాధి
- 27 ప్రాజెక్టుల ప్రతిపాదనలకు ఆమోదం
- ముఖ్యమంత్రి అధ్యక్షతన 15వ ఎస్ఐపీబీ సమావేశం
- ఇప్పటివరకు రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు
- వాటిద్వారా 8.58 లక్షల మందికి ఉపాధి

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్రంలో రూ.29,018 కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వాటిద్వారా 22,407 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు 27 సంస్థల నుంచి అందిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన 15వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్‌రెడ్డి, దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'ప్రతిష్ఠాత్మక గూగుల్, అర్సెలార్ మిత్తల్, బీపీసీఎల్ లాంటి మెగా ప్రాజెక్టులు వరుసగా ఏర్పాటుకావాలి. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి అడ్డంకులు లేకుండా చూడాలి. భూములు కేటాయించినా నిర్ణీత వ్యవధిలో పనులు ప్రారంభించని సంస్థలతో సంప్రదింపులు జరపాలి. ప్రాజెక్టు నిర్మాణానికి ఆసక్తి లేదంటే భూములు వెనక్కి తీసుకోవాలి. ప్రతి ఒప్పందం వేగంగా అమలుకావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు త్వరితగతిన - మిగతా 2లో



## భయపడడం నా రక్తంలోనే లేదు

- ఎన్ని కేసులు పెట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదు
- బెయిలబుల్ కేసులో అన్యాయంగా జైలులో ఉంచారు

2

# ఎఫ్‌టీఏతో సువర్ణాధ్యాయం

- భారత్-ఈయూ సంబంధాలు మరింత బలోపేతం
- ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటన
- స్పెయిన్, ఫిన్‌లాండ్, సెర్బియా, ఎస్తోనియా, కజకిస్తాన్, క్రొయేషియా అధినేతలతో సమావేశం
- కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చ

2



# విశాఖలో ఐకానిక్‌గా 'భారత్ మండపం'

-మొదటిపేజీ తరువాయి

కార్యరూపంలోకి తేవాలి' అని అధికారులకు సీఎం సూచించారు. ఇప్పటివరకు 15 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.9,03,726 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని.. వాటిద్వారా 8,58,082 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం పేర్కొన్నారు.

**సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు**

సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించారు. 'సొంత భూముల్లో ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునేవారికీ అదనపు ప్రోత్సాహకాలు అందించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నారైలను ఆహ్వానించాలి' అని సూచించారు.

**విశాఖలో ఐకానిక్‌గా 'భారత్ మండపం'**

విశాఖపట్నంలో 'భారత్ మండపం' రాబోతోందని.. దాన్ని ఐకానిక్‌గా తీర్చిదిద్దేలా చూడాలని అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా నిలవాలన్నారు. 'ప్రతి జిల్లాలో శిల్పారామాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. కాకినాడ, ఏలూరు లాంటి ప్రాంతాలతో సహా.. రాష్ట్రంలో మరిన్ని హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు రావాలి. విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా పర్యాటకరంగాన్ని ప్రోత్సహించాలి. సూర్యలంక, పోలవరం, పులికాట్, గండికోట, శ్రీశైలం, మదనపల్లె హార్సిలీ హిల్స్ లాంటి క్లస్టర్లు ఏర్పాటుచేసి.. అక్కడ షాపింగ్ మాల్స్, హోటళ్లు ఏర్పాటుచేస్తే పర్యాటకుల్ని



ఆకట్టుకోవచ్చు. క్రీడా నగరం, క్రియేటివ్ సిటీ ఎకో సిస్టం లాంటివి నెలకొల్పాలి. హెల్త్ టూరిజం గణనీయంగా పెరగాలి. హాస్పిటాలిటీలో డీమ్డ్ యూనివర్సిటీ లాంటివాటిని ప్రోత్సహించాలి. ఆక్వా రంగంలో విలువ ఆధారిత ఉత్పత్తులు వస్తేనే అమెరికాకు ఎగుమతులు పెరిగే అవకాశం ఉంటుంది. డెయిరీ, పౌల్ట్రీ, లైవ్‌స్టాక్, మాంసం ఎగుమతులు పెరిగేలా చూడాలి' అని పేర్కొన్నారు..

**ఉద్యోగాల వివరాలతో నైపుణ్యం పోర్టల్**

రాష్ట్రంలో ఇప్పటివరకు యువతకు లభించిన ఉపాధి వివరాలను నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించాలని సీఎం సూచించారు. 'ఇంకా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయనే వివరాలు తెలిసేలా రియల్ టైంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. ఎస్ఐపీబీ ఆమోదం తెలిపినవి, విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలకు సంబంధించి కార్యకలాపాలు ప్రారంభించే తేదీని స్పష్టంగా పేర్కొనాలి. విజయవాడ, విశాఖ, తిరుపతిల్లో ఈవీ ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టాలి' అని అధికారులకు సూచించారు.

తిరుపతి జిల్లాలో హెరిటేజ్ ఫుడ్స్ అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు సమావేశం నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బయటకు వెళ్లిపోయారు. ఆ ప్రతిపాదనపై చర్చించి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దానికి ఆమోదం తెలిపారు

# భయపడడం నా రక్తంలోనే లేదు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

నన్ను జైలులో పెడితే భయపడతానని అనుకున్నారని, అది నా రక్తంలోనే లేదని... ఎన్ని కేసులు పెట్టినా ఒక్క అడుగూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. జైలుకు వెళ్లినప్పుడు సంతోషంగానే ఉన్నానని, తిరిగి వచ్చినప్పుడూ అంతే సంతోషంగా ఉన్నానని, ఐ డోంట్‌కేర్ అన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో 18 రోజులుగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న రాంబాబు బుధవారం విడుదలయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బెయిలబుల్ కేసుకు ఇన్ని రోజులు జైలులో ఉండాల్సి వచ్చిందన్నారు. తనకు మద్దతు పలికిన వారికి, పలకని వారికి ధన్యవాదాలన్నారు. తనను జైలులో పెట్టడానికి చంద్రబాబు, లోకేశ్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నారని, వారికి ఈ చిన్నపాటి విషయం దొరికిందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యయుతంగా కూల్చేవరకు ఈ పోరాటం ఆగదన్నారు. సెంట్రల్ జైలును తనలో పట్టుదల పెంచే శిక్షణ కేంద్రంగా భావించానన్నారు. త్వరలో పరిస్థితులు మారుతాయన్నారు. తనను అన్యాయంగా, అక్రమంగా జైలులో పెట్టారన్నారు.

**చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షణలోనే దాడి**

'నా ఇంటిని దహనం చేయడానికి ప్రయత్నం చేశారు, నా కార్లు, ఆఫీసు పగులకొట్టారు. నా భార్య, పిల్లలను తరిమికొట్టారు, నన్ను చంపడానికి ప్రయత్నం చేశారు, తీసుకొచ్చి జైలులో పెట్టారు, అయితే ఏమైంది..' అని చంద్రబాబు, లోకేశ్‌ను అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఏడు గంటల సేపు తన ఇంటిపై దాడి జరిగిందని, దాన్ని చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారన్నారు. పోలీసుల సమక్షంలో తెలుగుదేశం కార్యకర్తలు, రౌడీలు, గంజాయి బ్యాచ్ తమపై దాడి చేశారన్నారు. ఎప్పుడూ, ఎక్కడా తప్పు చేయలేదని, పొరబాటు



మాట్లాడి వెంటనే పశ్చాత్తాప పడ్డానన్నారు. దానికి మించిన ప్రాయశ్చిత్తం లేదన్నారు.

దేనికైనా సిద్ధపడి ఉన్నామని, అప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి వెనుక, ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెనుక నడుస్తున్నామన్నారు. ఎన్ని కుట్రలైనా, కుతంత్రాలైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. జైలు అధికారులు వారి డ్యూటీ చేశారని, తనకు నచ్చకపోయినా వారు పెట్టిన ఆహారాన్నే తిన్నానని, తనను ప్రత్యేకంగా చూడాలని కోరులేదన్నారు. జైలులో ఇబ్బంది పడలేదని, బాత్‌రూమ్‌లో జారిపడ్డానని తెలిపారు. జైలు బయట అంబటి వెంట మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, మాజీ ఎంపీ వంగా గీత, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, చిర్ల జగ్గిరెడ్డి, తలారి వెంకట్రావు ఉన్నారు.

**అంబటి రాంబాబుకుబెయిల్ మంజూరు**

గుంటూరు లీగల్: పల్నాడు జిల్లా సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం.8 /23 కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.కుముదిని షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన "రంగోలి లక్కీ డ్రా' కార్యక్రమానికి సంబంధించి ఆరి?థక నేర ఆరోపణలపై కేసు నమోదు చేశారు. అనంతరం పోలీసులు పీటీ వారెంట్ ఆధారంగా అరెస్టు చేసి ఆయనను రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌కు తరలించారు.

# తిరుపతి లడ్డూపై చర్చకు ససేమిరా

స్వర్ణసాగరం అమరావతి

తిరుమల లడ్డూల కోసం హెరిటేజ్ నెయ్యిని ఇందాపూర్ డెయిరీ పేరుతో సరఫరా చేసిన అంశంపై చర్చించేందుకు అధికారపక్షం భయపడింది. ఈ అంశంపై వరుసగా రెండో రోజూ శాసనమండలిలో ఎటువంటి చర్చ లేకుండా సభ వాయిదా పడింది. ఇందాపూర్ డెయిరీ పేరుతో హెరిటేజ్ సంస్థ టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన అంశంపై వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆర్.రమేష్‌యాదవ్, కేఆర్‌జే భరత్, సిపాయి సుబ్రమణ్యం బుధవారం ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ బల్లి కళ్యాణచక్రవర్తి తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీపై ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని కూడా తిరస్కరించారు. దీంతో వైఎస్సార్‌సీపీ సభ్యులు ఇది సరికాదని, వాయిదా తీర్మానాలపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టారు. వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలియాలని ఆందోళనకు దిగారు. దీనిపై మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు కల్పించుకుని ఒకసారి తిరస్కరించిన తీర్మానంపై చర్చించేది లేదంటూ ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. అయితే.. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సభ ఆర్డర్‌లో లేదంటూ మాట్లాడటానికి నిరాకరించారు. ఇదే సమయంలో వాయిదా తీర్మానంపై చర్చ జరగాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు చైర్మన్ పోడియంను చుట్టిముట్టి పట్టుబట్టారు. దీంతో సభ ప్రారంభమై 10 నిమిషాలు కాకుండానే వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. మూడు గంటల అనంతరం తిరిగి ప్రారంభమైన సభలో అదే



గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. హెరిటేజ్ నెయ్యి సరఫరా అంశంపై చర్చించాల్సిందేనని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పట్టుబట్టారు. చర్చను ప్రారంభించాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు 'గోవింద.. గోవింద' అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజాహితం గురించి ఎటువంటి చర్చకైనా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిట్ దర్యాప్తులోని అంశాలను ఉటంకిస్తుండటంతో డైవర్ట్ చేయవద్దంటూ చైర్మన్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ కల్పించుకుని మాట్లాడుతుండగా చైర్మన్ సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

**అసెంబ్లీలో పనిచేయని మైకులు**

వరుసగా రెండోరోజు కూడా అసెంబ్లీలో మైకులు మొరాయించాయి. దీంతో మాట్లాడేందుకు సభ్యులు ఇబ్బంది పడ్డారు. చివరకు అందరికీ స్టాండ్ మైకులే ఆధారమయ్యాయి. సభ్యుల టేబుల్‌పై ఉన్న కొన్ని వైర్‌లెస్ స్పీకర్లు పనిచేయగా, మెజార్టీ సభ్యులకు అవి పని చేయలేదు. అసెంబ్లీ ఆవరణలో ఉన్న సౌండ్ సిస్టమ్‌కు స్టాండ్ మైకులను అనుసంధానం చేస్తున్న సందర్భంలో రీ సౌండ్ వస్తుండడంతో ఎవరేమి మాట్లాడుతున్నారో గ్యాలరీలో కూర్చున్న వారికి అర్థం కాని పరిస్థితి నెలకొంది. చివరికి స్పీకర్ పోడియంపై ఉన్న మైకులు కూడా పనిచేయకపోవడంతో స్పీుకర్ సైతం స్టాండ్ మైకుపై ఆధారపడాల్సి వచ్చింది. సెషన్ అంతా ఇదే పరిస్థితి కొనసాగింది. టెక్నికల్ టీమ్ వస్తుందని మైక్ సిస్టమ్‌ను సరి చేస్తుందని పలువురు సభ్యులు లాబీల్లో చెప్పుకొచ్చారు. కానీ రెండ్రోజులైనా సాంకేతిక లోపాలను సరిచేయకపోవడం ఏమిటన్న ప్రశ్న తలెత్తింది.

**మాజీ ఎమ్మెల్సీల మృతికి సంతాపం**

మాజీ ఎమ్మెల్సీలు ఐలాపురం వెంకయ్య, టి.రత్నాబాయి మృతికి శాసన మండలి బుధవారం సంతాపం తెలిపింది. సభ ప్రారంభం కాగానే చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాజీ ఎమ్మెల్సీల మృతిపై సంతాప తీర్మానాన్ని ప్రస్తావించారు. వెంకయ్య ఎమ్మెల్సీగా, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు, బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. రత్నాబాయి ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యురాలిగా, ఎమ్మెల్సీగా విశేష సేవలు అందించారన్నారు. వారి మృతి పట్ల సభ తీవ్ర సంతాపం తెలుపుతోందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతోందని చైర్మన్ ప్రకటించారు. ఈ సందర్భంగా శాసన మండలి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపింది.

## ఘనంగా సిడ్నీ పాఠశాల 3వ వార్షికోత్సవ వేడుకలు




ఉంగుటూరు, స్వర్ణసాగరం

మండలంలోని పెద్ద అవుటపల్లి గ్రామంలోని సిడ్నీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 3వ వార్షిక దినోత్సవ వేడుకలు పాఠశాల మైదానంలో ఆనందకరమైన వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉంగుటూరు మండలం ఏంఈఓ జె. సాంబశివరావు హాజరయ్యారు. అనంతరం ఇతివృత్త ఆధారిత నృత్యాలు, సంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ప్రదర్శించబడ్డాయి. పాఠశాల క్యాబినెట్ సభ్యులు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఇది పిల్లల నైపుణ్యాభివృద్ధికి సరైన ఉదాహరణలని, అన్ని నృత్యాలు చాలా హృద్యంగా, విభిన్న ఇతివృత్తాలు, సంప్రదాయాలను వర్ణించేలా ఉన్నాయని సాంబశివరావు ప్రశంసించారు. ఆటపాటలలో విజేతలకు అనేక బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథి పిల్లలకు ఉత్తమ విద్యార్థి అవార్డు, మంచి ప్రవర్తన అవార్డు వంటి అనేక నగదు బహుమతులు కూడా అందచేసారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**- అసెంబ్లీలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం, స్వర్ణసాగరం

నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని అలానే ఒక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆసుపత్రి అభివృద్ధి కోసం తాను ఇప్పటికే కోల్ ఇండియా, హెచ్పిఎల్ సంస్థల నుండి రూ. 3 కోట్ల 90 లక్షల సిఎస్ఆర్ నిధులను సేకరించినట్లు ఆయన సభకు వివరించారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి సంవత్సరం సగటున 125 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, బాధితులకు తక్షణ ప్రాథమిక చికిత్స అందించడానికి వీలుగా ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని ఆయన కోరారు. గన్నవరంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్నందున, విమాన ప్రయాణికులకు ఏదైనా ప్రమాదం జరిగినా, అనారోగ్య సమస్యలు తలెత్తినా తక్షణమే చికిత్స అందించే సౌకర్యం ఉండాలని, ప్రస్తుతం వారు విజయవాడ వరకు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను సొంతంగా సిఎస్ఆర్ నిధులు సేకరించిన నేపథ్యంలో, ఆసుపత్రిలోని మిగిలిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని సంబంధిత మంత్రిని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

## మన బలం.. నౌకా దళం

-మొదటిపేజీ తరువాయి

ఐఎఫ్ఆర్ ఓ నిదర్శనం. తీరం వెంబడి వివిధ దేశాల జెండాలు, నౌకాదళ సిబ్బందితో ఉన్న ఈ యుద్ధ నౌకలను చూస్తుంటే సంతోషంగా ఉంది. ఈ వాతావరణం ఉమ్మడి ఏకాత్మ భావనను ప్రతిబింబిస్తోంది. ఫ్లీట్ రివ్యూలో పాల్గొనడం ద్వారా మన సంబంధాలు మరింత బలోపేతమయ్యాయి. సముద్రాల ద్వారా అందరం కలసికట్టుగా ఉన్నామని ఈ కార్యక్రమం నిరూపించింది. భారత ప్రభుత్వ విధానమైన 'మహాసాగర్' స్ఫూర్తిని ఐఎఫ్ఆర్ మరింత ముందుకు తీసుకెళుతుందని ఆశిస్తున్నా" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

**సముద్రాలతో భారత్‌ది సుదీర్ఘ బంధం**

సముద్రాలతో భారత్‌ది సుదీర్ఘమైన, లోతైన, శతాబ్దాల నాటి బంధమని రాష్ట్రపతి గుర్తుచేశారు. వ్యాపారానికి, దేశాల మధ్య బంధానికి సముద్ర జలాలు మార్గాలని పేర్కొన్నారు. "కళింగ రాజుల పాలనలో ఒడిశా నుంచి నావికులు దక్షిణాసియా దేశాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారు. వారి రాకపోకలను అప్పటి ప్రజలు పండగలా జరుపుకొనేవారు. ఆనాటి సంప్రదాయానికి గుర్తుగా ఏటా కార్తిక పౌర్ణమి నుంచి వారం పాటు ఒడిశాలోని కటక్ ప్రాంత ప్రజలు బాలి జాతర అనే పండగను జరుపుకొంటున్నారు. ప్రస్తుతం ఫ్లీట్ రివ్యూ జరుగుతున్న విశాఖపట్నం.. భారత తూర్పు నౌకా దళ (ఈఎన్‌సీ) కేంద్రం. ఈ నగరానికి సముద్ర వర్తక చరిత్రలో కీలక స్థానం ఉంది. ఇక్కడ ఐఎఫ్ఆర్‌ను నిర్వహించడం.. ఈ నగరానికి నేవీ ఇస్తున్న ప్రాధాన్యాన్ని నొక్కి చెబుతోంది' అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచ పురోగతి, శ్రేయస్సుకు మార్గాలుగా ఉన్న మహాసముద్రాలను అభివృద్ధి చేయడానికి ఆయా దేశాల నౌకాదళాలు సమష్టిగా సహకరిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న విదేశీ నౌకాదళాల అధికారులు, సిబ్బందిని దేశ ప్రజల తరఫున ప్రశంసించారు.

## ఉగాదికి మరో డీఎస్సీ

-మొదటిపేజీ తరువాయి

పాఠశాలల నుంచి ప్రాథమికంగా వివరాలు తీసుకున్నారు. వీటన్నింటిలో కలిపి 1,200 వరకు ఖాళీలు రానున్నాయి. ఇవికాకుండా పంచాయతీరాజ్, పురపాలక, ప్రభుత్వ పాఠశాలల్లో 1,700 పోస్టులు ఉండనున్నాయి. ప్రత్యేక విద్య పోస్టులు 700 వరకు భర్తీ చేసే అవకాశం ఉంది. గతేడాది ఏప్రిల్‌లో 16,347 పోస్టులకు ప్రకటన ఇవ్వగా.. అందులో 15,941 భర్తీ అయ్యాయి. కొన్ని పోస్టులకు రిజర్వేషన్ల అభ్యర్థులు లేనందున మిగిలిపోయాయి.

**సిలబస్‌లో మార్పు లేదు**

ఉగాదికి ఇచ్చే డీఎస్సీ సిలబస్‌లో మార్పులేవీ చేయడం లేదు. గతేడాది డీఎస్సీకి ఇచ్చిన సిలబస్, మార్గదర్శకాలనే ఈసారీ అమలు చేయనున్నారు. ప్రత్యేక డీఎస్సీ సిలబస్‌ను ఇప్పటికే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అన్ని పోస్టులకూ ఆంగ్ల భాష ప్రావీణ్యం పరీక్ష, కంప్యూటర్ ప్రావీణ్యం పరీక్ష నిర్వహించాలని మొదట భావించినా, సమయం లేనందున ఈ ఆలోచనను వాయిదా వేశారు.

**ప్రత్యేక ఒప్పంద టీచర్లకు వెయిటేజీ?**

ప్రత్యేక అవసరాలున్న పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు రాష్ట్రంలో 2,600 మంది వరకు ఉండగా.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారిలో అన్ని అర్హతలూ ఉన్న సుమారు 800 మందికి మినిమం టైం స్కేల్ అమలు చేయనున్నారు. పదేళ్ల సర్వీసు, టెట్‌లాంటి అర్హతలు నిర్ణయించారు. ఈ అర్హతలు సాధించిన వారికి మినిమం టైం స్కేల్ అమలు చేస్తారు. పర్మినెంట్ ఉద్యోగం కోసం వీరూ డీఎస్సీ రాయాల్సి ఉంటుంది. ప్రత్యేక డీఎస్సీలో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న టీచర్లకు వెయిటేజీ ఇవ్వడంపై అధికారులు ఆలోచన చేస్తున్నారు

swarna sagaram_Swarna sagaram.qxd 2/18/2026 11:15 PM Page 1



తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# ఉపాధి హామీ కూలీలకు కొలతలకు అతీతంగా వేతనం ఇవ్వాలని సిపిఐ డిమాండ్



**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

శ్రీకాళహస్తి మండలం ముచ్చువోలు గ్రామ పంచాయతీలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పరిశీలించారు, గ్రామీణ ప్రాంతాలలో యువకులు, మహిళలు వలస వెళ్లకుండా నివారించడానికి ఎర్రజెండాల పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టాన్ని ఉపాధి కూలీలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన ఉద్ఘాటించారు.ఉపాధి హామీ పని జరిగే చోట త్రాగునీరు, మజ్జిగ, మెడికల్ కిట్టు, టెంట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, వేసవికాలం ఆరంభం కావడంతో ఎండలు విపరీతంగా ఉండటంతో కూలీలకు అదనంగా వేతనాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.కూలీలకు పనిముట్లు కల్పించి, గత 15 సంవత్సరాలుగా జరుగుతున్న ఈనాటికీ పరికరాలు కూలీలకు అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన మండిపడ్డారు, జాబ్ కార్డులకు అతీతంగా పని కల్పించాలని, 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు 600 రూపాయలు అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉపాధి హామీ కూలీలను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్, సువర్ణ, సుధా కుమారి, గిరిజ, సుభాషిని, మాధవి, ఉష, భూలోకం, నారాయణ, విజయ తదితరులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రోడ్డుపై నిరసన తెలిపిన మహిళలు



**వి.కోట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18:**

చిత్తూరు జిల్లా వి కోట మండలం లో నేర్నిపల్లి పంచాయతీ నందు తాగినీటి సౌకర్యం లేక మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇంకా వేసవికాలం రాకముందే త్రాగునీటి ఎద్దడి మొదలైంది. నిర్నిపల్లి నందు సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్నాయి వారికి గత నెల రోజులుగా త్రాగునీటి సౌకర్యం లేక విలవిలలాడుతున్నారు ఎంతమంది అధికారులకు విన్నవించుకున్నాను ఎటువంటి ఫలితం లేక రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వేసవికాలం రాకముందే మా పరిస్థితి ఇలా ఉందంటే వేసవికాలంలో మా పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించండి అని అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నారు. బోరు నందు కొద్దిగా నీరు ఉన్న వాటిని మోటారు ద్వారా పైకి తీసుకురావడానికి వీలు లేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన చేస్తున్నారని విషయం తెలుసుకున్న వీకోట పిఎస్ పోలీస్ స్టేషన్ వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు వారు వినుకపోవడంతో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని విషయం ఆరా తీశారు విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ ఉన్నత అధికారులను మందలించి వెంటనే తాగినోటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చి నిరసనను విరమింప చేసుకొని వెళ్ళమన్నారు.

# షేక్ అబ్దుల్ రహీంను పరామర్శించిన దద్దాల



**కనిగిరి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18**

పామూరు మండలం పడమటి కట్టకిందపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు,కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ సోదరుడు షేక్ అబ్దుల్ రహీం కాలికి ఫ్రాక్చరై కనిగిరి హర్షిత హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు.కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం హాస్పిటల్ కు వెళ్లి అబ్దుల్ రహీం గారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం,రాచపూడి మాణిక్య గారు,సిరుప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,శ్రీరామ సతీష్ ,పోలక సిద్ధారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి,యర్రబెల్లి దేవరాజ్,పలుకూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నరు.

# కంచర్లవారిపల్లి హైస్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**కనిగిరి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంచర్లవారి పల్లి నందు బుధవారం వార్షికోత్సవం లో భాగంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు సి. విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈరోజు సమావేశానికి వెలిగండ్ల మండల విద్యశాఖాధికారి దాసు ప్రసాద్, పి. సి. పల్లి మండల విద్యశాఖాధికారి శ్రీనివాసచారి, రిటైర్డ్ మండల విద్యశాఖాధికారి రవీంద్ర ప్రసాద్ హాజరయ్యారు. అతిధులు మాట్లాడుతూ జీవితం లో 10 వ తరగతి చాలా కీలకమని, విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈరోజు పాఠశాలలో గత జూన్ లో రిటైర్ అయిన కె. పదిలం బాబు, యన్. రమేష్ పదవ తరగతి చదువుతున్న 105 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసి ఉత్తమ ఫలితాలు సాదించాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాల పూర్వవిద్యార్థి వెంకట రావు గ్రంధాలయ పుస్తకాలకు గాను 3000 రూపాయలు పాఠశాల హెడ్ మాస్టర్ గారికి అందజేశారు.ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితే చర్యలు

## ఓజిలి థింక్ గ్యాస్ యాజమాన్యం

**స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి18:**

నాయుడుపేట మండలం మేనకూరు, ఓజిలి మండలం అత్తివరం, ఓజిలి గ్రామాల సమీపంలో థింక్ గ్యాస్ పైప్ లైన్లు పై అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఓజిలి థింక్ గ్యాస్ యాజమాన్యం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. థింక్ గ్యాస్ యాజమాన్యం వివరాల మేరకు నాయుడుపేట పరిధిలోని మేనకూరు, కోనేటిరాజుపాలెం వద్ద ఉన్న ఇండస్ కాఫీ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ పిట్స్ కోసం చేసిన జెసిబి తవ్వకాలు వలన 125ఎఎ ఎం డి పి ఈ గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతింది. దీని ఫలితంగా గ్యాస్‌తో ఉన్న పైప్‌లైన్ పగిలిపోయి, గ్యాస్ లీకేజీకి దారితీసింది. సహజ వాయువు పైప్‌లైన్ భద్రతా ఉల్లంఘన చట్టపరమైన రీతిలో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. థింక్ గ్యాస్ (గతంలో ాూ+ధ్రా ప్రథమ్ అని పిలిచేవారు ) వేసిన సహజ వాయువు పైప్‌లైన్ పై ాూ××జ వారి నిర్లక్ష్యం కారణంగా దెబ్బతింది. ఈ సంఘటన కంపెనీకి ముందస్తు సమాచారం లేకుండానే జరిగింది. దీనితో థింక్ గ్యాస్ ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. ప్రస్తుత ఐపీసీ సెక్షన్లు 285 మరియు 336 ప్రకారం ఈ తరహా అనధికార నష్టం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ. 25 కోట్ల వరకు జరిమానా విధించదగిన నేరం. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను కంపెనీ వెంటనే పునరుద్ధరించింది . ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా తిరిగి ప్రారంభించేలా చూసుకుంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, తృతీయ పక్షం తవ్వకం పనిని ప్రారంభించాలని ప్రణాళిక చేసుకుంటే , వారు 'డయల్ బిఫోర్ యు డిగ్' కాంటాక్ట్ నంబర్ ద్వారా నగర మున్సిపల్ అధికారులకు లేదా నగర గ్యాస్ పంపిణీ సంస్థకు తెలియజేయాలి. థింక్ గ్యాస్ కోసం టోల్-ఫ్రీ కాంటాక్ట్ నంబర్ 1800 2022 999.గృహ వినియోగం కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్జీ ) మరియు రవాణా వినియోగదారులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ ) సరఫరా చేయడానికి కంపెనీ తిరుపతిలో పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. రూట్ మార్కర్లు, హెచ్చరిక సంకేతాలు మరియు అత్యవసర సమాచార బోర్డు యొక్క స్పష్టమైన దృశ్యమానత ఉన్నప్పటికీ, తవ్వకం పనిని పర్యవేక్షించే కాంట్రాక్టర్ తవ్వకం ప్రారంభించే ముందు థింక్ గ్యాస్‌కు తెలియజేయడంలో లేదా ఏదైనా సంఘటన తర్వాత నివేదికను అందించడంలో నిర్లక్ష్యం వహించాడు.ఈ సంఘటన మరోసారి తృతీయ పక్షాలు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను నివారించడానికి కఠినమైన చర్యల అవసరాన్ని నొక్కి చెబుతుంది, చట్టాన్ని అనుసరించడం మరియు అటువంటి నిర్లక్ష్యాన్ని నివారించడం యొక్క ప్రాముఖ్యతను వెల్లడిస్తుంది .

THINK GAS
Stepping Ahead Together AG&P Pratham | THINK GAS

# శంకర నేత్రాలయ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి





## ఎంపీడీవో విజ్ఞప్తి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18**

స్థానికంగా ఏర్పాటు చేసిన శంకర నేత్రాలయ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కే వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారు. కంటి వైద్యులతో మాట్లాడారు సుప్రసిద్ధ శంకరనేత్ర వైద్యశాల మరియు స్థానిక కుటుంబీకులు పద్మభూషణ్ డాక్టర్ కోడూరు వరప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులఆధ్వర్యంలో ఈనెల 21 వరకు ఉచిత కంటి వైద్య చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో తో పాటుకోడూరు చంద్రశేఖర్ రెడ్డి స్థానిక నేతలు ముత్యాల శ్రీనివాసులు వెంకటేశ్వర్లు కంటి వైద్యులు తదితరులు ఉన్నారు

# "విషపూరిత గడ్డతో బాధపడుతున్న చిన్నారి

## సంధ్య కు రూ 12000 ఆర్థిక సాయం"



**వెంకటాచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18**

విషపూరిత గడ్డతో చాలాకాలంగా తీవ్రంగా అనారోగ్యంతో బాధపడుతూ సహాయం కోసం ఎదురుచూస్తున్న ఓ చిన్నారి పరిస్థితి గమనించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు సేవే పరమార్ధంగా భావించే ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు బాలిక స్థితిని గమనించి తమ వంతు రూ 20000 ఆర్థిక సాయం అందించిన సంఘటన వివరాలివిబండ్లపాలెం గ్రామానికి చెందిన12 సంవత్సరాల చిన్నారి తుమ్మల సంధ్య శరీరంలో విషపూరితమైన గడ్డలు కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఈ పాప పరిస్థితి గమనించి వైద్యానికి అవసరమైన మందుల ఖర్చులకు గాను నాలుగు లక్షలు విలువ చేసే మందులు ఏర్పాటు చేశారు.ప్రతి ఆరు మాసాలకు ఒకసారి పరీక్షలు చేసుకొనేందుకు ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండడం గమనించిన సురేష్ నాయుడు వాణి భవాని నాయుడుజనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులతో కలిసిఆ చిన్నారికి రూ 20000 అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా చిన్న పిల్లలు ఆహారపు అలవాట్లు కారణంగా పర్యావరణం కలుషితం కావడంతో ఇటువంటి వ్యాధులు రావడం జరుగుతుందన్నారుఆరోగ్య జాగ్రత్తలు పాటించి తమ పిల్లలను జాగ్రత్తగాచూచుకోవాలని కుటుంబీకులను కోరారు.సహాయం అందించిన వారిలోబోలా అశోక్ నారదాసు రవి పసుపులేటి ప్రసాద్ యనమల మధు పినిశెట్టి మహేష్ మేకల సాయి కృష్ణ యాదవ్ ఎలికంగిరీష్ దగ్గోలు సుమన్ కావలి మస్తాన్దయార్ధ హృదయాన్ని స్థానికులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వెంకటాచల మండల కార్యదర్శి సందూరి శ్రీహరి సీనియర్ నాయకులు రహీం పల్లాల శీను చిన్న సమద్ తదితరులు పాల్గొన్నారు

# తోటపల్లిలోశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట గ్రామోత్సవం

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18**



మండలంలోని తోటపల్లి గ్రామంలో ప్రజలు సురక్షితంగా సుఖశాంతులతోఉండాలన్న లక్ష్యంతో మాజీ సర్పంచ్ తోటపల్లి నారాయణశ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహంఆవిష్కరించాలన్న ఆలోచనతో భక్తులు అభిమానులు గ్రామస్తుల సహాయ సహకారాలతో విగ్రహం ఆవిష్కరణకుపూనుకున్నారు .ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటలకుభజన బృందంతో గ్రామోత్సవం నిర్వహిస్తున్నారుఈ విగ్రహ ఆవిష్కరణకు భక్తులను దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని దైవ భక్తులు మాజీ సర్పంచ్ కోసూరు నారాయణ విజ్ఞప్తి చేశారు.ఇందుకోసం తన ఫోన్ నెంబర్91 779 6 9 9 62 సంప్రదించాలని హృదయ పూర్వకంగా కోరుతున్నారు

# అక్రమాలకు అడ్డగా శ్రీరంగరాజపురం సింగిల్ విండో. కార్యాలయం..?

- పాలకులు.. కార్యాలయ సిబ్బంది దొందూ దొందే..
- తన అనుమాయిల పేరిట పుట్టుకొచ్చిన " నకిలీ రైతులు" "-
- పర్యవేక్షణ లేక... పక్కదారి పడుతున్న నిధులు..?



శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: ఫిబ్రవరి 18:

శ్రీరంగరాజపురం మండల సింగల్ విండో కార్యాలయంలో బోగస్ రైతుల పేరిట అక్రమ లోన్లు పొందుటకు అడ్డగా మారిందని... స్వయానా డైరెక్టర్లే.. తన అనుమాయిలతో అక్క.. అక్కడ ఇటీవల చర్చించుకోవడం చర్చనీయాంశమైంది.

**పాలకులు, కార్యాలయ సిబ్బంది.. దొందూ దొందే...**

సింగల్ విండో కార్యాలయంలో... డైరెక్టర్లతోపాటు.. చైర్మన్ పాలకపక్షంగా ఉన్నారు. ఈ క్రమంలో సింగిల్ విండో కార్యాలయానికి అధిపతిగా సీఈఓ ఆధిపత్యం చలాయిస్తారు. ఈ క్రమంలో పాలకపక్షంతో.. చైర్మన్, డైరెక్టర్లు డైరెక్టర్లు కలిసి తమ ఇష్టానుసారంగా లోన్లు మంజూరుకు సిఫార్సులు జారీ చేస్తారు. దీంతో అక్రమ రైతుల పేరిట... బోగస్ రికార్డులతో లక్షల్లో రుణాలు పొందడానికి అధికారాన్ని ఉపయోగించుకుంటారు. ఈ వ్యవహారం ఇక్కడ బట్టబయలు కాకుండా జాగ్రత్త వహిస్తారు. కార్యాలయం పై ఉన్నతాధికారుల చలామణి చెల్లుబాటు కాకుండా అడ్డుకోగలుగుతారు. రికార్డులు ఎలా ఉన్నా... అమల్లోకి తేవడానికి మార్గం సుముగం చేసుకుంటారు. వాటిని అమలులోకి తేవడానికి సీఈవో తదితర ఉద్యోగులకు థాయిలాలు పొందు పరిచిన... ఈ ఉదంతం శ్రీరంగరాజపురం సింగిల్ విండో కార్యాలయంలో చోటు చేసుకున్నట్లు బోగట్టా...

**రైతుల పేరిట బోగస్ పత్రాలు సృష్టి..** సింగల్ విండో కార్యాలయంలో రుణాలు పొందుటకు... పాలకులు.. కార్యాలయ సిబ్బందితోపాటు సీఈఓ తో కలిసి గుట్టు చప్పుడు కాకుండా నకిలీ పాస్ పుస్తకాలు... సృష్టించడమే కాకుండా... వాటిని అమల్లోకి తెచ్చి రుణాలు పొందుతున్నారని ప్రస్తుతం మండలంలో చర్చించుకోవడం జరిగింది.

**పర్యవేక్షణ లేక... పక్కదారి పడుతున్న నిధులు..?**

సింగిల్ విండో కార్యాలయంలో... సిబ్బంది పని తీరు మెరుగు పడకపోవడంతో... నిధులు పక్కదారి పడుతున్నాయి. ఈ క్రమంలో జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడంతో.. నిజమైన రైతులకు అందాల్సిన రుణాలు... పాలకుల చెప్పిన పేర్లే పొందుపరుస్తూ.. వాటిని అమలులోకి చేస్తూ.. నిధులు మంజూరు చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా ఉన్నతాధికారుల చొరవ తీసుకొని పర్యవేక్షణ చేస్తే పక్కదారి పట్టిన నిధులు వెలుగులోకి రావడంతో పాటు, భోగస్ రికార్డులు బట్టబయలు అయ్యే అవకాశం ఉందని మండలంలో ఈ నూట ఆ నోట పలుకుతున్న వైనంతో ప్రస్తుతం చర్చ నియాంశమైంది.

## జనసైనికులారా వీర మహిళా సిద్ధం కండీ జనసేన థామస్

స్వర్ణ సాగరం కె వి బి పురం:



జన సైనికుల కుటుంబ ఆర్థిక భద్రత కు, సేవల గుర్తింపు కు... ఉద్యమి, సాధక్, ప్రధాత గా ఫిబ్రవరి28 నా జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు,విరివిగా నమోదు చేయ వలెను అని మండల కేంద్రంలోని కేవీబీపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లా డుతూ"ఉద్యమి"పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేసేందుకు ముందుకొచ్చి పార్టీ సభ్యత్వం తీసుకునేవారు."సాధక్"పార్టీ పోరాటానికి మరింత బలాన్ని చేకూర్చేలా కొత్తవారిని ప్రభావితం చేస్తూ, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీలోకి ఆహ్వానిస్తూ, సభ్యత్వాలు చేయించేవారు"ప్రధాత"పార్టీకి పరోక్షంగా ఆర్థిక, సాంకేతిక లేదా మేధోపరమైన సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారు,జనసైనికుల కు,విరమహిళకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సతీష్,విజయకుమార్ ,రాజేష్,విజయ్,సందీప్,హరీస్,సింసన్, విక్రమ్,జయ చంద్ర,నరేష్,కిరణ్,విరమహిళలు సుజీవన,అమ్ములు పాల్గొన్నారు

## గంధం గంగమ్మ కర్మక్రియల్లో ఎస్సీవీ దిలీప్ నివాళి,



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల సీనియర్ పాత్రికేయుడు గంధం మునిచంద్ర మాతృమూర్తి గంధం గంగమ్మ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. బుధవారం నిర్వహించిన కర్మక్రియల కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి. నాయుడు కుమారుడు ఎస్సీవీ దిలీప్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుదర్శన్ నాయుడు పాల్గొన్నారు.

## టిడిపికి తీరని లోటు... కూలి బలరామయ్య మృతి,

**కుటుంబానికి పార్టీ అండగా ఉంటాం: గాలి మురళి నాయుడు,**



స్వర్ణసాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామపంచాయితీ గుఱ్రప్పనాయుడు కండ్రిగ హరిజనవాడకు చెందిన టిడిపి నాయకుడు బలరామయ్య (కూలి) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ బుధవారం ఉదయం కన్నుమూశారు.ఆయన భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాలి మురళి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గోగినేని భాస్కర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సింగమాల భాస్కరయ్య, కస్తూరయ్య, బూత్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ బలరామయ్య పార్టీకి విశేష సేవలందించారని, ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి





ఐరాల, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత మరియు సంపూర్ణ పోషక ఆహారాన్ని పరిశీలించి న ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి. ఐరాల ప్రభుత్వ నూతన కార్యక్రమం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు సంపూర్ణ పోషక ఆహారాన్ని పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు 100 రోజులు ప్రణాళిక కార్యక్రమం అమలులో భాగంగా ఐరాల జిహెచ్ఎస్ సందర్శించడం జరిగింది. విద్యార్థులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐరాల జిహెచ్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ స్తంభాలగిరిశ్వర దేవస్థానం ప్రధాన అర్చకులు కన్నుమూత



తిరుపతి జిల్లా డక్కిలి మండలం దేవుని వెల్లంపల్లి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి ప్రభాకర్ శర్మ స్వర్గస్తులు అయినారు వారి పార్థివ దేహానికి మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రస్తుత మాధవయ్య పాలెం సింగిల్ విండో చైర్మన్ ఏలేశ్వరం రామచంద్ర నాయుడు గారు నివాళులర్పించి, ప్రభాకర్ శర్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## తిమ్మిరెడ్డిపల్లెపంచాయతీ తేనేపల్లె చెరువువేలం ద్వారా 3.55 లక్షల ఆదాయం



ఐరాల, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

ఐరాల,పూతలపట్టు మండలం తిమ్మిరెడ్డి పల్లి పంచాయతీకి తేనేపల్లి చెరువు చేపలవేలం ద్వారా రూ.3.55 లక్షలు ఆదాయంవచ్చింది.బుధవారం తిమ్మిరెడ్డిపల్లిపంచా యతీకార్యాలయంలోతేనేపల్లెచెరువుకుచేపలఫలసాయంకొరకువేలంపాటనిర్వహించారు.వేలంపాటనువ్యాపారస్తులుపోటాపోటీగాపాడుకున్నారు.ఎన్ పురుషోత్తమ నాయుడు. లీలా మనోహర్ రెడ్డి మధ్య వేలంపాట ఎక్కువగా నడిచింది చివరికి ఎన్ పురుషోత్తమ నాయుడు మూడులక్షల 55వేలతో వేలంపాట దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిట్టెమ్మ. జడ్పిటిసి దేవిక. తిమ్మిరెడ్డి పల్లి.తేనే పల్లె పంచాయతీ కార్యదర్శులు బేబీ.మహేష్.తేనే పల్లె చెరువునీటిసంఘంఅధ్యక్షులు జయరామనాయుడు.నాయకులు భాస్కర్ రెడ్డి.రాజేంద్ర నాయుడు.గోవిందనాయుడు.ఒడ్డప్పరెడ్డి.రామమూర్తి.నారాయణరెడ్డి.మోహన్ రెడ్డి.వేలం పాట దారులు పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 18



డోర్నకల్ మండలం చాపల తండా గ్రామ సర్పంచ్ బానోత్ రంగమ్మ పాండు నాయక్ మనవడు తరుణ్ వేదాంత్ మొదటి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్ పాల్గొన్నారు. అనంతరం చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట తాళ్లూరి రామయ్య ,తదితరులు ఉన్నారు

## హైవేపై వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయండి

**జనసేన పార్టీ యాదమరి మండల అధ్యక్షుడు కుమార్**

**కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తున్న జనసేన నాయకులు**



ఐరాల, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

యాదమరి మండలంలోని పలు ప్రజా సమస్యలు కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది . చెన్నై బెంగళూరు హైవే మీద యాదమరి కి వెళ్లే నాలుగు రోడ్ల కూడలిలో ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోగా అనేకమంది క్షతగాత్రులయ్యారని కావున త్వరితగతిన బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని, తక్షణ చర్యగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా ముదురామపురం రెవెన్యూ విలేజ్ లోని రెవెన్యూ, ఫారెస్ట్ సమస్యపై గత రెండు సంవత్సరాలుగా జనసేన పార్టీ తరపున అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగిందని ఈ సమస్యపై త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు.పై అంశాలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఈ అంశాలపై వెంటనే చర్య తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమార్ , పిఎసిఎస్ యాదమరి డైరెక్టర్ ప్రభాకర్ , జనసైనికుడు నరేష్ పాల్గొనడం జరిగింది.

## భరత నాట్యంలో రాణిస్తున్న తగ్గువారిపల్లికి చెందిన రజితశ్రీ

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 18



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియో జకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీ అదే గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న వి.చ ందన లోకేష్ ల కుమార్తె రజితశ్రీ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొ గిలి దేవస్థానంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యంలో తన ప్రతిభను కనపరిచి ప్రశంసలు అందుకుం ది.చిన్నారిని పలువురు అభినందించి ఆశీర్వదించారు. చిన్నతనం నుండి భరతనాట్యంలో రాణిస్తున్న రజిత శ్రీ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, తగ్గువారిపల్లె గ్రామస్తులు రజత్ శ్రీ ని బుధవారం అభినందించారు

# పనులు చేయకనే... బిల్లులు మంజూరు కు సిఫార్సులా





- ఉద్యోగం చేస్తున్నారా లేకుంటే... మేతమేస్తున్నారా..

**ఉపాధి సిబ్బంది పని తీరుపై ఆగ్రహం ఎల్లగక్కిన డ్వామా పిడి రవికుమార్**

శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: ఫిబ్రవరి 18 :

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలకు, నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పథకం అమల లోకి తీసుకువస్తే, వాటిని సరైన పద్ధతిలో అమలు చేయక... అక్రమార్కులకు అసరాగా నిధులు మంజూరు చేయటం సిగ్గుచేటని, ఉపాధి సిబ్బందిపై డ్వామా పిడి రవికుమార్ ఆగ్రహం ఎల్లగక్కారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది. మండలంలో 23 పంచాయతీలు ఉండగా, ఇటీవల గత 20 రోజులుగా సామాజిక తనిఖీ బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో చేపట్టిన పనులను గుర్తించి... వాటి వివరాలను పంచాయతీలలో గ్రామ సభలు ద్వారా బహిరంగ ప్రకటన చేశారు. ఈ క్రమంలో పంచాయతీల వారీగా సామాజిక ప్రజా వేదిక లో చేపట్టిన పనులు వివరాలను డిఆర్పిలు చదివి వినిపించారు. ఈ క్రమంలో ఉపాధి సామాజిక తనిఖీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మాయాజాలం గుట్టు రట్టయింది. ఈ తనిఖీ లలో పుల్లూరు, ఇ కె కండ్రిగ, మంగుంట పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు చేయకుండానే ఇతరులకు బిల్లులు పెట్టిన వైనం బట్టబయలైంది. చెట్లు ఒక రైతులకు మంజూరు చేస్తే, మరొక రైతు పొలంలో చెట్లు నాటడం జరిగింది.0 తక్కువ పనిచేసి ఎక్కువ కొలతలు కొలిచి బిల్లులు మంజూరు చేసుకున్నట్లు,అలాగే కూలీలకు డిమాండ్ ఇచ్చి రసీదు ఇవ్వకుండా బిల్లులు మంజూరు చేసుకున్నట్లు గుర్తించారు. అవినీతి చేస్తుంటే మండల అధికారులు ఏం చేస్తున్నట్లు అని పిడి రవికుమార్ అధికారుల ప్రశ్నించారు. అవినీతికి పాల్పడ్డ ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తప్పవని హెచ్చరిం చారు.2024-2025 మార్చ్ పనులకు గాను 12 కోట్ల 14 లక్షల 39వేల612 రూపాయలు పనులు జరిగింది. అందులో 36,662 పనులు చేయడం జరిగిందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి చేసిన పనులను గుర్తించాలని తెలిపారు. కొన్నిచోట్ల గ్రామసభలు నిర్వహించకుండానే సభలు నిర్వహించినట్లు తన దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనజ, ఏపీఎం లలిత , ఏపీడీ మురజ్ టి ఏ లు నౌషాద్ , రేఖ, రామ్మూర్తి ఫీల్డ్ అసిస్టెంట్లు శకుంతల రేఖ జ్యోతి జీవ, నేతాజీ సుధాకర్ రాజేష్ సదా, మునిరత్నం ఆనంద్ రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మన రక్షణ - మనం తెలుగు పట్టిక
RNI No : APTEL/2020/13908
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మహాశివరాత్రి వేళ ఆదిదంపతుల కళ్యాణం వైభవంగా

### 59 జంటల వివాహాలు -- బాల్యవివాహాల నివారణకు పది చెక్‌పోస్టులు,

### రాత్రంతా మాడవీధుల్లో పర్యటించిన సీడీపీవో శాంతిదుర్గ,

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అట్టహాసంగా జరిగింది. స్వామి--అమ్మవార్ల దివ్య సాక్షిగా జరిగిన ఈ సామూహిక వివాహ వేడుకలో మొత్తం 59 నూతన వధూవరులు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు.మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ విభాగానికి చెందిన అంగన్వాడి సిబ్బంది ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని విస్తృత పర్యవేక్షణ చేపట్టారు. వివాహాల సందర్భంగా ఎక్కడా బాల్యవివాహాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు శ్రీకాళహస్తి సీడీపీవో శాంతి దుర్గ తెలిపారు. ఇందుకోసం చతుర్మఖ మాడవీధుల పరిధిలో పది చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వధూవరుల వయస్సు ధృవీకరణ పత్రాలను పరిశీలించారు.రాత్రంతా స్వయంగా మాడవీధుల్లో పర్యటించిన శాంతిదుర్గ నూతన వధూవరులను పలకరిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థానం జారీ చేసిన అనుమతి పత్రాలను పరిశీలించడంతో పాటు, వసతిగృహాల్లో గదుల కేటాయింపులపై రిజిస్టర్‌లను తనిఖీ చేసినట్లు వివరించారు.




100 శాతం బాల్యవివాహాల నివారణ లక్ష్యంగా చర్యలు తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు.స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు చదివింపుల రూపంలో రూ.2,26,476/- సమర్పించారు. కళ్యాణ వేడుకలతో చతుర్మఖ మాడవీధులు పండుగ వాతావరణంలో మునిగిపోయి, నూతన వధూవరులతో కళ్యాణ శోభతో విరాజిల్లాయి. భక్తుల శివనామస్మరణల మధ్య ఆదిదంపతుల దివ్య కళ్యాణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పరిమళింపజేసింది.

# బీసీలకు ఆర్థిక భరోసా ఇచ్చిన బడ్జెట్,

### రూ.51,021 కోట్లు కేటాయింపు చారిత్రాత్మకం,

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,


ఆంధ్రప్రదేశ్‌లో బీసీల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ బీసీలకు ఆర్థిక భరోసా కల్పించేదిగా ఉందని వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, టిడిపి బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఆర్థిక సమర్థత, సుస్థిరతతో ముందుకు సాగుతోందని తెలిపారు. 2026--27 సంవత్సరానికి రూ.3,32,205 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్కు ధన్యవాదాలు తెలిపారు.2025--26లో బీసీల సంక్షేమానికి రూ.47,000 కోట్లు కేటాయించగా, 2026--27లో ఆ మొత్తాన్ని పెంచుతూ రూ.51,021 కోట్లు కేటాయించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. చేనేత కార్మికులు, నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్, కల్లుగీత కార్మికులకు,



వడ్డెరలకు రిజర్వేషన్లు, మత్స్యకార భరోసా, ఆటో డ్రైవర్ల సంక్షేమ పథకాలు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు అధిక అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల కోసం విజయవాడలో ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రతి నియోజకవర్గానికి ఒక లీప్ స్కూల్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీమాల భాస్కర్ ముదిరాజ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ జన్మదిన వేడుకలు

### పత్రిక విలేకరులకి హెల్మెట్ పంపిణీ.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఫిబ్రవరి 18.

నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ జన్మదిన వేడుకలను బుధవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ రఫీకి శాలవాలు కప్పి,పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 786 సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ రఫీ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత సి ఎస్ తేజ సెంటర్ వద్ద మీడియా మిత్రులకు శానిటేషన్ మేస్త్రీలకు హెల్మెట్లు పంపిణీ చేశారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు,అన్నా క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ రఫీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు షేక్ రఫీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయుడుపేట పోలేరమ్మ ఆలయ చైర్మన్ నానబాల సుబ్బారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జివిఆర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పలుకూరు ముత్యాలయ్య,నిత్య కృష్ణారెడ్డి,కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య, జువ్వలపాటి మస్తాన్,కందనూరు విజయ్,పసల చెంగయ్య,మొండెం బాబు,రేవతి,హైమావతి,శేషం మునిగోపి,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీకి శాలవాలు కప్పి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీఆర్ఏలకు ప్రమోషన్లు త్వరితగతిన ఇవ్వాలి,

### ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించిన ఏపీ వీఆర్ఏల సంఘం నాయకులు,



స్వర్ణసాగరం -తొట్టంబేడు,

వీఆర్ఏల నుంచి అటెండర్, నైట్ వాచ్‌మన్ పోస్టులకు ప్రమోషన్లు జారీ చేసే జీఓను అనుసరించి ఈ ఏడాది కోటాను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఏపీ వీఆర్ఏల సంఘం నాయకులు బుధవారం తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు.సంఘ రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య నాయకత్వంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామల లక్ష్మణ, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సాంబయ్య, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు టి. కోదండన్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఆర్డీఓ రాంమోహన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామల లక్ష్మణ మాట్లాడుతూ, ఏపీఆర్ఎస్ఏ ఒ ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర కార్యవర్గం వీఆర్ఏల సమస్యలపై నిరంతరం పోరాడుతోందన్నారు. సంఘానికి తిరుపతి డివిజన్ వీఆర్ఏలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.సమావేశంలో తిరుపతి డివిజన్ వీఆర్ఏలు కె. అంకయ్య, నాగరాజ్, గోపి, గౌరీ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉన్మాది ప్రాణాన్ని రక్షించిన రక్షకభటులు

### ప్రాణదాతలు గా నిలిచిన సీఐ ఎస్ జయచంద్ర, సిబ్బంది

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18



పట్టణ అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద బుధవారం నాడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ యువకుడిని పట్టణ పోలీసులు తక్షణమే స్పందించి కాపాడారు. వివరాల్లోకెలితే యువ కుడు 25-30 వయస్సు గల అస్సాం రాష్ట్రావాసిగా, ఉపాధి కోసం కోయంబత్తూరు వెళ్తున్న క్రమంలో, మానసిక స్థితి సరిగా లేక రేణిగుంట రైల్వే స్టేషన్లో రైలు నుండి దిగిపోయా డు. ఉదయం 9 గంటల సమయంలో సదరు యువకుడు ఒక్కసారిగా పదునైన కత్తితో తన కుడి చెవి కింద గొంతు భాగంలో తీవ్రంగా కోసుకున్నాడు. దీంతో రక్తం భారీగా ప్రవహించి యువకుడు రోడ్డుపై కుప్పకూలిపోయాడు. విషయాన్ని తెలుసుకున్న పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎస్ జయచంద్ర తక్షణమే స్పందించి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకొని తమ సిబ్బందిని ఘటనా స్థలానికి పంపారు. కానిస్టేబుళ్లు రత్న ప్రసాద్, శీను, కనకరాజు, ఉమాపతి వృత్తి ధర్మంతో పాటు ప్రాణదాతలుగా అవతరించి రక్తపు మడుగులో ఉన్న యువకుడిని ఆటోలో ఎక్కించుకుని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సమయానికి ఆసుపత్రికి చేర్చడంతో వైద్యులు యువకుడికి ప్రథమ చికిత్స అందించి ప్రాణాపాయం నుండి రక్షించారు. ప్రజా పక్షాన నిలబడి సేవ చేస్తున్న పోలీసుల తీరును చూసి స్థానిక ప్రజలు, వ్యాపారులు ప్రశంసల వర్షం కురిపించారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గిరి ప్రదక్షణకు ఆహ్వానం

### ఉభయదారులుగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు,



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రేపు (19-02-2026, గురువారం) నిర్వహించనున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ ఉత్సవానికి ఉభయదారులుగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారు.ఉదయం 6:30 గంటలకు దేవస్థానం గాలిగోపురం వద్ద నుంచి కొండచుట్టూ గిరి ప్రదక్షణ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి స్వయంగా పాల్గొని స్వామివారికి సేవలందించనున్నారు.గిరి ప్రదక్షణలో శివభక్తులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పార్టీ కార్యాలయం విజ్ఞప్తి చేసింది.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంశ్రీకాళహస్తి

# విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా ఏఐ ఎగ్జిబిషన్,

### శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్‌లో రోబోల ప్రదర్శన ఆకట్టుకుంది,



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,

ఎంజీఎం స్కూల్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా డీవైఈవో శ్రీ మహేశ్వర్, శ్రీకాళహస్తి ఎంఈఓ శ్రీ బాలయ్య హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.విద్యార్థులు రూపొందించిన రోబోలు, ఏఐ ఆధారిత నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తక్కువ సమయంలో ఎక్కువ పనిని పూర్తి చేయడం, ప్రమాదకర పరిస్థితుల్లో మానవ జోక్యాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ఏఐ ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా రక్షణ రంగంలో రోబోల వినియోగం ద్వారా సైనికుల ప్రాణనష్టం తగ్గే అవకాశముందని పేర్కొన్నారు.ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డా. గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ వైద్య, విద్యా, రక్షణ రంగాల్లో ఏఐ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మానవ మేధస్సుతో చేసే పనులతో పాటు శ్రమాత్మక పనులను కూడా సులభతరం చేసే సామర్థ్యం ఏఐకు ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో డా. గుడ్లూరు మయూర్, డీవైఈవో శ్రీ మహేశ్వర్, ఎంఈఓ శ్రీ బాలయ్య, హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాధుని దర్శించుకున్న విదేశీ భక్తులు

కాణిపాకం , స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18



గణనాధుని సేవలో విదేశీయులు. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దర్శించుకున్న వివిధ దేశాలకు చెందిన విదేశీ భక్తులు, మరియు జర్మనీ దేశానికి చెందిన శ్రీ పీఠ నిలయ భక్తి మార్గ్ సెంటర్ శ్రీ పరమహంస విశ్వనాథ గురూజీ , వారి బృందం జర్మనీ, రష్యా, ఫ్రాన్స్, వివిధ దేశాలకు చెందిన 170 మంది బృందం స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , మరియు దేవస్థానం ఈ.వో పెంచల్ కిషోర్ , ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, కాణిపాకం ఎస్.ఐ,తదితరులు ఉన్నారు.

# డీకేటీ భూములపై దందా?,

### 7 రోజుల్లో విచారణ ప్రారంభించాలి

### -- లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడి,

### సర్వే నెం.444 వ్యవహారంపై సిపిఐ అల్టిమేటం,

స్వర్ణసాగరం- ఏర్పేడు,

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం. 444లో ఉన్న ప్రభుత్వ/డీకేటీ భూములపై జరుగుతున్న పరిణామాలు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆరోపించింది. ఈ వ్యవహారంపై తక్షణ సమగ్ర విచారణ చేపట్టి ప్రజలకు నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేసింది.వికృతమాల పంచాయతీ పరిధిలో జరుగుతున్న వెంచర్లపై రెవెన్యూ అధికారులకు సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. 22-ఏ జాబితాలో మార్పులు, అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు, చెరువు కట్ట ప్రాంతంలో భూసమతలీకరణ వంటి చర్యలు చట్టబద్ధమా? లేక ప్రభుత్వ




భూములపై అక్రమ దాడా? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు.అసైనడ్ ల్యాండ్స్ (ప్రోహిబిషన్ అఫ్ ట్రాన్స్ఫర్స్ ) యాక్ట్ , 1977 ప్రకారం డీకేటీ భూముల బదిలీలు చెల్లవని, రిజిస్ట్రేషన్ యాక్ట్ , 1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ నిషేధితమని సిపిఐ నేతలు గుర్తుచేశారు. చట్టాల్ని పక్కనబెట్టి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.7 రోజుల్లోగా పూర్తి స్థాయి విచారణ ప్రారంభించకపోతే కలెక్టరేట్ ముట్టడి, గ్రామస్థాయి భారీ నిరసనలు, రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) రూపంలో హై కోర్ట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు."ప్రభుత్వ భూములు కొందరి వ్యక్తిగత సొత్తు కావు. అవి ప్రజల ఆస్తి. పేదల హక్కులపై ఎవరైనా చేయి వేస్తే చట్టపరంగా, ప్రజా పోరాటంతో ఎదుర్కొంటాం" అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య హెచ్చరించారు.గ్రామ ప్రజలు భయపడవద్దని, తమ వద్ద ఉన్న సమాచారం అధికారులకు లేదా పార్టీకి అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వైయస్ మనీ, సర్దార్ శివకుమార్, చారులత, జనార్ధన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఒకప్పటి హీరోయిన్ కుమార్తె

దక్షిణాది వెండితెరపై ఒకప్పుడు ఓ వెలుగు వెలిగి ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్న సీనియర్ నటి ఖుష్బూ వారసురాలు అవంతిక సుందర్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. 'ఆరంభం' అనే మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని స్టార్ట్ చేస్తుంది ఈ బ్యూటీ. సుజేష్ అన్నీ ఈపెన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ఆమె 'ఆరతి' అనే పాత్రలో కనిపించనుంది. ఇక ఖుష్బూ కూడా మలయాళ సినిమాతోనే తన సినీ ప్రయాణాన్ని స్టార్ట్ చెయ్యగా.. కూతురు అవంతిక సుందర్ కూడా మంచి విజయాన్ని అందుకుని హీరోయిన్‌గా ఎదగాలని ఆశిస్తున్నారు అభిమానులు. కాగా.. 'ఆరంభం' చిత్రంలో సరిత, ఇంద్రన్స్, విజయరాఘవన్ వంటి దిగ్గజ నటీనటులు కూడా నటిస్తుండటంతో అవంతికకు ఇదొక మంచి ఆఫర్‌గా చెబుతున్నారు నెటిజన్లు.





# క్లైమాక్స్‌కి ఖచ్చితంగా కన్నీళ్లొస్తాయి

అజయ్ దిషన్, ధనుషా హీరో హీరోయిన్స్‌గా.. సునీల్, లక్ష్మి మంచు కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బుకీ'. గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్టైనర్ ఇప్పటికే తమిళ్‌లో విడుదలై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌ని అందుకుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించగా మూవీ ప్రజెంటర్, మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ.. 'ఈ వేడుకకు మంచు లక్ష్మి రావడం చాలా ఆనందంగా ఉంది. వారితో కలిసి మరిన్ని చిత్రాలు చేయాలని కోరుకుంటున్నాను. గణేష్ అద్భుతమైన డిఓపీ, దర్శకుడు. ఈ సినిమా మ్యాసీవ్ హైబడ్జెట్ మూవీలా కనిపించదానికి కారణం కూడా తన విజన్. ఈ సినిమా తర్వాత కచ్చితంగా మీరందరూ ఆయన్ని సపోర్ట్ చేస్తారు. బుకీ కూడా తన నటనతో మీ అందరినీ అలరిస్తుంది. తెలుగు ఆడియన్స్ ఒక మంచి టాలెంట్‌ని సపోర్ట్ చేస్తారు. తనని కూడా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా క్లైమాక్స్ చూస్తున్నప్పుడు ఖచ్చితంగా కన్నీళ్లు వస్తాయి. అంతా రిలేట్ చేసుకునేలా ఉంటుంది. చాలా మంచి సినిమా. ఫిబ్రవరి 20న థియేటర్స్‌లో చూసి తప్పకుండా మీరందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అన్నారు. యాక్ట్రెస్ మంచు లక్ష్మి మాట్లాడుతూ.. 'గత శుక్రవారం ఈ సినిమా తమిళ్లో రిలీజ్ అయ్యి అద్భుతమైన రెస్పాన్స్‌ని అందుకుంది. ఇది యూనివర్సల్‌గా కరెక్ట్ అయ్యే సినిమా అజయ్ ధనుషా ఇలా మంచి టీం తో కలిసి చేసిన సినిమా ఇది. విజయ్ ఒక సినిమాకి మ్యూజిక్ ఇస్తున్నారంటే ఆ కంటెంట్ అద్భుతంగా ఉంటుంది. డైరెక్టర్ గణేష్‌కి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది. ఈ సినిమాలో చాలా ఆసక్తికరమైన క్యారెక్టర్ చేశాను. ఇందులో క్యారెక్టర్ ఎక్స్ప్రెషన్స్ చాలా గమ్మత్తుగా ఉంటాయి. ఈ సినిమా తమిళ్లో అద్భుతమైన పేరు సంపాదించుకుంది. ఇది యూత్ ఫుల్ సినిమా. తెలుగులో కూడా సినిమా మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను' అన్నారు.

# చూసే వాళ్లకు చిన్నది కావచ్చు

ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే మంచి క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్స్‌లో మలయాళ తార మమితాబైజు ఒకరు. 'ప్రేమలు'తో ఒక్కసారిగా ఫేమస్ అయిన మమితా.. ప్రస్తుతం కోలీవుడ్, టాలీవుడ్, మాలీవుడ్‌లో ఆఫర్లు అందుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రజెంట్ కోలీవుడ్ స్టార్ సూర్యతో ఓ సినిమా చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సూర్యపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'సూర్య, నేను 'సూర్య46' షూటింగ్‌లో చాలా సరదాగా గడిపాం. సూర్య సార్ ఎప్పుడూ స్పెషల్ కాఫీ తాగుతుంటారు. అది చాలా చాలా బాగుంటుంది. నేను ఆయన అసిస్టెంట్లను ఏ కాఫీ తాగుతున్నారో అడిగేదాన్ని. ఒకసారి నేను అడిగడం చూసిన సూర్య షూటింగ్ పూర్తయ్యే వరకు ప్రతిరోజూ ఆ కాఫీ నేను కూడా తాగేలా చూసుకున్నారు. ఇది చిన్న విషయమే కావచ్చు కానీ నాకు చాలా పెద్ద విషయం' అని తెలిపింది. కాగా.. సూర్య, మమితా జంటగా నటిస్తున్న చిత్రం 'సూర్య46'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రాబోతున్న ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు జి.వి. ప్రకాష్ సంగీతం అందిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. 2026 జూలైలో రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది.

